**DD9 వార్త**
తెలుగు దినపత్రిక
www.dd9vaartha.com
సంపుటి : 01 సంచిక : 137 శనివారం, 03, 2026 , పేజీలు - 06 వెల : 3/-

**మంచిమాట**
ధనాన్ని చూసి దరిచేరే బంధువులు, అందాన్ని చూసి కలిగే ప్రేమ, అవసరం కోసం కలుపుకునే స్నేహం... ఎన్నటికీ శాశ్వతం కావు.

## స్కూటీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు..
# దంపతులు అక్కడికక్కడే మృతి

**ముసారాంబాగ్ :** ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొట్టిన ఘటనలో దంపతులు అక్కడికక్కడే మృతిచెందారు. బస్సు ఢీకొట్టడంతో స్కూటీ బస్సువైపునకే పడిపోయింది. దాంతో బస్సుకు తగిలి ఇద్దరి తలలకు తీవ్ర గాయాలవడంతో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ నగరంలోని ముసారాంబాగ్ ప్రాంతంలో గత రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు మలక్‌పేట్ ప్రాంతంలో ఉంటున్న తమ కూతురిని చూసేందుకు సూర్యాపేట నుంచి వచ్చారు. గురవారం రాత్రి స్కూటీపై బయటకు వెళ్లారు. ఈ క్రమంలో మూసారాంబాగ్ హైటెక్ గార్డెన్ సమీపంలో.. వారు ప్రయాణిస్తున్న స్కూటీని దిల్?సుఖ్?నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.

## కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ప్రచారాన్ని
# తిప్పికొట్టండి

**మహబూబ్‌నగర్ :** కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న అబద్ధపు ప్రచా రాన్ని తిప్పికొట్టాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రజాప్రతి నిధులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో బయట పెట్టాలని వారికి సూచించారు. కృషాజలాల్లో వాటా తగ్గడం వల్ల జరిగిన నష్టాన్ని వివరి ంచాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఉమ్మడి మహ బూబ్‌నగర్ ప్రజాప్రతినిధులకు ఆయన పలు సూచనలు చేశారు. కృష్ణాజలాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవా లని సూచి ంచారు.వివాదం సృష్టించి లబ్ధిపొందాలని ప్రయత్ని స్తున్నారు : పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదని, డీపీఆర్ లేకుండానే రూ.27 వేల కోట్లు ఖర్చు చేశారని సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి గురువారం ఆరోపించిన విషయం తెలిసిందే. ఇందువల్ల పర్యావరణ అనుమతులు కూడా రాలేదని, అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారన్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం సృష్టించి, తద్వారా లబ్ది పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత



కె. చంద్రశేఖర్ ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం నీళ్లు నిజాలు అనే అంశంపై ప్రజా భవన్‌లో గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజటేషన్ ఇచ్చారు. ఇందులో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం తరువాత సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలిచి ఉండేదన్న సీఎం రేవంత్ రెడ్డి నీటి వాటాల విషయంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లుతున్నామని సీఎం స్పష్టం చేశారు.

## నూతన వాహన టాక్స్ విధానం ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జనవరి2 :** తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి.(శుక్రవారం)రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కరా?టక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్.వాటికి రోడ్ సేఫ్టీ సెస్.ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగుతున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

## జీహెచ్ఎంసీ వార్డుల విభజనలో
# సమస్యలుంటే పరిష్కరిస్తాం

**హైదరాబాద్ :**మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ ఎంసీ చట్టసవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రజల కు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్‌లో మున్సిపాలిటీలను విలీ నం చేశామన్నారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజి స్తామో నిర్ణయించలేదన్న ఆయన అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకెళ్తామని తెలిపారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికను రూపొందించామన్నారు.మూడు కార్పొరే షన్లుగా గ్రేటర్ హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్‌ను 3 కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నామని శ్రీధర్? బాబు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉందన్న ఆయన నగరంలో గాలి నాణ్యత ముమ్ముందు మరిం త పడిపోకూడదని భావిస్తున్నామన్నారు. కాలుష్యం నియంత్రణకే నగరం లోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే ప్రక్రియ చేపట్టామని తెలిపారు. హైదరాబాద్‌లో మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తామని శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించామన్నారు. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోందని శ్రీధర్?బాబు వివరించారు. జీహెచ్ఎంసీ వార్డుల విభజనలో సమస్యలుంటే పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. జీహెచ్ఎంసీ వార్డుల విభజనలో సమస్యలుంటే పరిష్కరిస్తాం : మంత్రి శ్రీధర్‌బాబు వార్డుల విభజనలో సమస్యలుంటే పరిష్కరిస్తాం : జీహెచ్ ఎంసీ వార్డుల విభజనలో సమస్యలుంటే



పరిష్కరిస్తామని మంత్రి శ్రీధర్‌బా బు తెలిపారు. 8 మంది జోనల్ కమిషనర్లను నియమించామన్నారు. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించామని తెలిపారు. గత ప్రభుత్వం సిబ్బందిని 33కు పెంచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 33 కలెక్టరేట్‌లను నిర్మించింది గానీ వాటిలో సిబ్బంది లేరని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బంది నియమించామని శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడించిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే అది కూడా తొలగించారన్నారు.ఓఆర్ఆర్ వరకు కోర్ అర్బన్ రీజియన్ వృద్ధికి జీహెచ్ఎంసీ బిల్లు దోహదం చేస్తుందని శ్రీధర్?బాబు తెలిపారు.

## దట్టంగా అలుముకున్న
# పొగ మంచు

**హైదరాబాద్ :** హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో



భారీగా పొగమంచు కమ్ముకుంది. శంషాబాద్ -బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా వాహ నాలు నిలిచిపోయాయి. జాతీయ రహదారిపై దాదాపు పది కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. శాభాద్ నుంచి పాలమాకుల వరకు వాహనాలు నిలిచాయి. పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు తమ వాహనాలను రహదారి పక్కన నిలిపివేశారు. పొగ మంచు కారణంగా ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి పైనా పొగమంచు దట్టంగా కమ్ముకుంది. వెళ్తున్న బండ్లు కనిపించక వాహనదా రులు నెమ్మదిగా వెళ్తున్నారు. లైట్ల వెలుతురు లో నెమ్మదిగా ముందుకు సాగుతున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద భారీగా కమ్ముకున్న పొగ మంచుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్-ఘట్‌కేసర్ బైపాస్ రహదారిలో పది అడుగుల దూరంలోని వాహనాలు కనిపించని విధంగా పొగ మంచు కురుస్తోంది.

## ఇండోర్ లో నీరు కాదు
# విషాన్ని పంపిణీ చేస్తోంది



**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌లో కలుషిత నీరు తాగి పలువురు మృతి చెందడంపై కాంగ్రె స్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అక్కడి పరిపాలన కుంభకరుడిలా నిద్రపోతో ందని మండిపడ్డారు. ఇందౌర్ ప్రజలకు నీరు కాకుండా, విషాన్ని పంపిణీ చేస్తోందని బీజేపీ నేత ృత్వంలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మురికిగా, దుర్వాసన వస్తోన్న నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.బీజేపీపై రాహుల్ విమర్శ లు“ఇందౌర్‌లో నీరు కాదు. కేవలం విషాన్ని పంపిణీ చేస్తోంది. అదే సమయంలో అక్కడి పరిపాలన కుంభకరుడిలా నిద్రపోతోంది. దీంతో ఇంటింటా విషాదం అలుముకుంది. పేదలు నిస్సహాయంగా ఉండిపోయారు. దీనికి తోడు బీజేపీ నాయకుల అహంకారపూరిత ప్రకటనలు. బాధిత కుటుంబాలకు ఓదార్పు అవసరం. ప్రభుత్వం దానికి బదులుగా అహంకారాన్ని ప్రదర్శి స్తోంది. మురికిగా, దుర్వాసనతో కూడిన నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేశారు. అయినా ఎందుకు పట్టించుకోలేదు? మురుగు నీరు తాగునీటిలో ఎలా కలిసింది? అలాంటి నీటి సరఫరాను సకాలంలో ఎందుకు నిలిపివేయలేదు? బాధ్యులైన అధికారులు, నాయకులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు?” అని రాహుల్ గాంధీ ఎక్స్?లో పోస్ట్ చేశారు.అలాగే ఇందౌర్‌లో జరిగిన నీటి కాలుష్యం ఘటనకు మధ్యప్రదేశ్?లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇది పరిపాలన, జవాబుదారీతనంలో వైఫల్యం అని ఆరోపించారు. ఒక ప్రాంతంలో దగ్గు సిరప్‌కు సంబంధించిన మరణాలు, మరోచోట ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలుకల వల్ల పిల్లలు చనిపోవడం, ఇప్పుడు మురుగునీరు కలిసిన తాగునీటి వల్ల మరణాలు సంభవించాయని విమర్శించారు.మధ్యప్రదేశ్ దుష్పరిపాలనకు కేంద్రంగా మారిందని ఎద్దేవా చేశారు. పేదలు చనిపోయిన ప్రతిసారీ ప్రధాని నరేంద్ర మోదీ మౌనంగా ఉంటారని అన్నారు. “ఇవి ఉచితాల గురించి అడిగిన ప్రశ్నలు కావు. జవాబుదారీతనం కోసం చేస్తున్న డిమాండ్లు. స్వచ్ఛమైన నీరు ఎవరి దయ కాదు. పరిశుభ్రమైన నీరు పొందడం ప్రజల హక్కు. ఈ హక్కును కాలరాసిన బీజేపీ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, అధికారులు ఈ ఘటనకు పూర్తిగా బాధ్యత వహించాలి. మధ్యప్రదేశ్ ఇప్పుడు దుష్పరిపాలనకు కేంద్రంగా మారింది” అని బీజేపీ సర్కార్ పై రాహుల్ మండిపడ్డారు.

## బీఆర్ఎస్ సంచలన నిర్ణయం
# అసెంబ్లీ బహిష్కరణ

**హైదరాబాద్, జనవరి 2:** అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బాయికాట్ చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు మీడియాకు తెలియజేశారు. గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడుతూ. అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుందన్నారు. అసెంబ్లీ సమావేశాలను బాయ్ కాట్ చేస్తున్నామని మాజీ మంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ తీరు చూస్తుంటే శాసనసభ నిబంధనలకు



విరుద్ధంగా ఉందని మండిపడ్డారు.బీఏసీ మీటింగ్‌కు ప్రభుత్వం తరపున గంటన్నర లేటుగా వచ్చారని.. అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీని బూతులమయం చేశారని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీకి మైక్ ఇవ్వరా అని ప్రశ్నించారు. పార్లమెంటులో మోదీని రాహుల్ గాంధీ తిట్టడంలేదా అని నిలదీశారు. అసెంబ్లీలో తాను సీఎం గురించి మాట్లాడితే తప్పు ఏంటి అంటూ ఫైర్ అయ్యారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లాగా, సీఎల్పీ మీటింగ్‌లాగా మార్చారంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ కంపు కంటే సీఎం నోటి నుంచి వచ్చే మాటల కంపు ఎక్కువంటూ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా లేక స్ట్రీట్ రౌడీనా అని అన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి, నీళ్ల ద్రోహి అని.. కేసీఆర్‌ను ఇష్టం వచ్చినట్లు సీఎం మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు. ప్రతి దానికి కమీషన్లు తీసుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.

## జల వివాదాల పరిష్కారానికి కేంద్రం
# సంపూర్ణ సహకారం

**ఢిల్లీ, జనవరి2 :** జల వివాదాల పరిష్కారానికి కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల



ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ కమిటీలో చైర్మన్లు, చీఫ్ ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు. ఈ మేరకు(శుక్రవారం) ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి.సంపూర సహకారంతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.కృషా?జలాల వినియోగంపై వాదనలు.ఉదాహరణకు.. 16, జూలై 2025 నాడు ఢిల్లీలో కేంద్ర జలవనరుల శాఖ (జల్‌శక్తి) మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్న విషయం తెలిసిందే.

## దేశంలో వైట్ కాలర్
# ఉగ్రవాదం పెరుగుతోంది



**న్యూ ఢిల్లీ :**దేశంలో ‘వైట్ కాలర్’ ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయం 104వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. గతేడాది నవంబర్ 10న దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడును ప్రస్తావిస్తూ వైట్ కాలర్ ఉగ్రవాదంపై ఆవేదన వ్యక్తం చేశారు. జ్ఞానంతో పాటు విలువలు, నైతికత ఎంత అవసరమో ఆ ఘటన తెలియజేస్తుందని చెప్పారు. రోగులకు ప్రిస్క్రిప్షన్‌పై ‘%=శ%’ అని రాసే వైద్యుల చేతుల్లో ‘ ఉండటం దురదృష్టకరమని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు దేశంలోని డిఫెన్స్ స్టార్టప్‌లు అదుతేమైన పనితీరు కనబరుస్తున్నాయని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాబోయే 15 నుంచి 20 ఏళ్లలో ఆయుధాల తయారీలో భారత్ పూర్తి స్వయం సమృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.”వైట్-కాలర్ ఉగ్రవాదం అనే ఆందోళనకరమైన ధోరణి ఈ రోజు దేశంలో పెరుగుతోంది. అత్యంత విద్యావంతులైన వారిలో కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మీరు చూశారు. దిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరిగింది. అది చేసింది ఎవరు ఓ వైద్యుడు. రోగులకు ప్రిస్క్రిప్షన్ పైన ఆర్ఎక్స్ రాసిన తర్వాత వైద్యులు మందులు రాస్తారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న టాయిలెట్లను వెంటనే పూర్తి చేయాలి


## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి, జనవరి 02(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ దశలో పెండింగ్‌లో ఉన్న టాయిలెట్లను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో పాఠశాలల టాయిలెట్ల నిర్మాణంపై డీఈఓ, సీపీఓ, డీఆర్డీఓ, ఏపీడీ, ఈఈ పీఆర్ కామారెడ్డి, బాన్సువాడ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పాఠశాలల టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించిన జాబితాపై సవివరంగా ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణ పనుల పురోగతిని వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ సంబంధిత అధికారులు సమగ్ర నివేదికను సమర్పించాలని, పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చేపట్టాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు మరుగు దొడ్ల నిర్మాణం అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులు, పూర్తైన పనులు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార చర్యలను నివేదికలో స్పష్టంగా పొందుపరచాలని అధికారులకు ఆదేశించారు.

# హిడ్మాను మోసం చేసి చంపారు.. సంచలనం సృష్టిస్తున్న మావోయిస్టుల లేఖ





**హైదరాబాద్ :** మావోయిస్టు పార్టీకి మాస్టర్‌మైండ్‌గా పేరున్న మద్వి హిడ్మాఎన్‌కౌంటర్ బూటకమని మావోయిస్టు పార్టీ విడుదల చేసింది. ఇప్పుడు ఈ లేఖ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం స ృష్టిస్తున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లకు చెందిన ఓ కాంగ్రెస్ నేత చేసిన మోసం వల్లే హిడ్మా చనిపోయారని ఆ ఆపార్టీ అల్లూరి సీతారామారాజు డివిజన్ అధికార ప్రతనిధి విప్లవ్ పేరుతో లేఖ విడుదల చేశారు. హిడ్మాకు హాస్పిటల్‌లో వైద్యం అందిస్తానని నమ్మబలికి పోలీసులకు సమాచరమిచ్చి కాల్చి చంపారన్నారు. ఆ ద్రోహి ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారని లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు హిట్ లిస్టులో ఉన్న రాజకీయ నాయకులకు ప్రజా కోర్టులుతో శిక్ష తప్పదని, ఖబర్దార్ కాంట్రాక్టర్లు, రాజకీయనాకులు అంటూ హెచ్చిరించారు. కాగా, మావోయిస్టు పార్టీ కీలక నేత, పీపుల్స్ గెరిల్లా సుప్రీం లీడర్, ఎర్రదళం సేనాధిపతి మద్వి హిడ్మా అలియాస్ సంతోష్ ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. అతనితోపాటు భార్య రాజే పోలీసుల తూటాలకు నేలకొరిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారిన సేనాధిపతి హిడ్మాపై దేగ కన్నెసి, అనేక కోవర్టు ఆపరేషన్లు జరిపిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లోని మారెడుమిల్లి అడవుల్లో అతని ప్రస్థానానికి తెరపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారెడుమిల్లి మండలం టైగర్ జోన్ ప్రాంతంలోని నల్లూరు జలపాతం వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో హిడ్మాతోపాటు ఆయన భార్య రాజే(డీవీసీఎం), లక్మల్ అలియాస్ చైతు, మల్లా అలియాస్ మల్లలు, కమ్లూ అలియాస్ కామ్లేశ్ మ ృతిచెందిన విషయం తెలిసిందే.

# ప్రతిపక్షం ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా.. : జగదీష్ రెడ్డి




**హైదరాబాద్ :** ఇవాళ అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు ఇవ్వలేకపోయింది. ఈ అంశంపై సీఎం మాట్లాడిన తర్వాత మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వలేదు. బీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిని దూషిస్తున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తానంటే మైక్ ఇవ్వనని స్పీకర్ చెప్పారు.

దాంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అయితే 'ముఖ్యమంత్రిని విమర్శిస్తానంటే మైక్ ఇవ్వను' అన్న స్పీకర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తప్పుపట్టారు. 'ముఖ్యమంత్రిని విమర్శించకపోతే ప్రతిపక్షం ఎక్కడన్నా ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా..?' అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వకపోవడం ఏంటని నిలదీశారు. సభ్యులు ముఖ్యమంత్రిని పొగడడానికి సభకు వస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మూసీ కంపును అంతా తీసుకొచ్చి తన నోటి ద్వారా అసెంబ్లీలో వదిలిండని విమర్శించారు. ప్రధానమైన ప్రతిపక్షంగా తాము ప్రజల తరుపున ప్రశ్నలు అడుగుతామని అన్నారు. పేద ప్రజల ఇళ్లు కూలకొడితే వాళ్లకు అండగా ఉంటామని చెప్పారు.

ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు దాడిచేసి, మాకు మైక్ ఇవ్వకుండా వేరే ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు మూసీ ప్రస్తావన తీసుకురాగానే వారి మైక్ కట్ చేశారని చెప్పారు. స్పీకర్ వైఖరికి నిరసనగా తాము సభను బాయ్ కాట్ చేశామని తెలిపారు.

# జ్యువెలరీ షాప్‌కు కన్నం వేసేందుకు విఫలయత్నం.. పోలీసులు రావడంతో పరారైన దుండగులు




**వినాయక నగర్, జనవరి 02 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా దోపిడీ దొంగలు పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. గత వారం రోజులుగా జిల్లా కేంద్రంలో దోపిడీ దొంగలు విరుచుకుపడుతున్నారు. డిసెంబర్ 27వ తేదీన రెండు ఏటీఎం సెంటర్ లను దోచుకుపోయిన ఘటనలో పోలీసు బ ృందాలు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన జరిగిన రెండు రోజుల అనంతరం మళ్లీ స్థానిక ఖలీల్ వాడి ప్రాంతంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎం ద్యూటీ కి ఎదిరించిన మరో ఘటన వెలుగు చూసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులకు మళ్లీ తాజాగా దోపిడీ యత్నం మరో ఘటన గురువారం అర్ధరాత్రి అనంతరం వెలుగు చూసింది. నగరంలోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైతు బజార్ సమీపంలో గల శ్రీగణేష్ జ్యువెలరీ షాప్ ను దోచుకునేందుకు దుండగులు విఫల యత్నం చేశారు. అర్ధరాత్రి అనంతరం ముఖాలకు ముసుగులు ధరించి ఉన్న ముగ్గురు సభ్యులు జ్యువెలరీ షాపు వద్దకు వచ్చి ఇనుప రాడ్లతో షట్టర్ ను ధ్వంసం చేసి పైకి లేపే లోనికి దూరెందుకు ప్రయత్నించారు. అదే సమయంలో నైట్ పెట్రోలింగ్ సిబ్బంది అటువైపుగా రావడాన్ని గమనించిన దుండగులు అక్కడి నుండి పరారయ్యారు. అయితే పోలీసు సిబ్బంది సైతం వారిని పట్టుకునేందుకు ప్రయత్నించిన దుండగులు తప్పించుకున్నట్లు తెలిసింది. విషయం తెలియడంతో ఏసీబీ రాజా వెంకట్ రెడ్డి, నగర సీఐ శ్రీనివాస్ రాజ్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై షాపు యజమాని వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడో టౌన్ ఎస్సై హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# యూరియా కొరతపై చర్చ పెట్టాలి.. శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాయిదా తీర్మానం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో యూరియా కొరతపై శాసన సభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులు, ఎరువుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానల వల్ల కలుగుతున్న నష్టాలపై సభలో వెంటనే చర్చ చేపట్టాలని ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కోరారు. మరోవైపు యూరియా కొరతపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ప్రాంగణంలో నిరసన తెలిపారు. షాపుల్లో దొరకని యూరియా యాప్‌ల్లో దొరుకుతుందా?, కాంగ్రెస్ వచ్చింది.. యూరియా కొరత వచ్చిందని ప్లకార్డులు ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులతో శాసన సభకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డులతో లోనికి వెళ్లవద్దని సూచించారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది. నేను మాట్లాడిన తర్వాతనే మీకు సరెండర్ లీవ్‌ల డబ్బులు వచ్చాయి.. ఇప్పుడు యూరియా మీద కూడా రైతుల పక్షాన మాట్లాడితేనే యూరియా వస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# పశువుల షెడ్ల నిర్మాణానికి దరఖాస్తులు చేసుకోవాలి



**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ఆసక్తి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీంగల్ ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పశువుల షెడ్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. పశుపోషణను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ. 70 వేలు మంజూరు చేస్తోం దని తెలిపారు. పాడి రైతులు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు షెడ్ల మంజూరుకు క ృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో నర్సయ్య, బాబాపూర్ సర్పంచ్ అమీర్, ఉపసర్పంచ్ మంద గోవర్ధన్, వార్డు సభ్యులు గంగబాపు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# నేడు బోధన్ లో శ్రీ మారుతి మందిర దుకాణాలకు బహిరంగ వేలం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరానికి చెందిన దుకాణ సముదాయంలోని షట్టర్ నంబర్ (1)కు సంబంధించి లీజు మంజూరు చేయడానికి బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవదాయ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. వచ్చే రెండు సంవత్సరాల కాలపరిమితికి గాను ఈ లీజు లైసెన్స్ మంజూరు చేస్తామని, ఆసక్తి గల వారు శనివారం నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా దరఖాస్తు పూర్తి చేసి, దరఖాస్తు రుసుము కింద రూ. 3 వేలు చెల్లించి కార్యాలయంలో అందజేయాలని, వేలం పాట ప్రారంభానికి ముందు రూ. 1 లక్ష డిపాజిట్ కింద చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# పర్యాటక హబ్‌గా అశోక్ సాగర్ తీర్మానించిన పాలకవర్గం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ సుంచనకోట అనురాధ రాధకిషన్ గౌడ్ అన్నారు. శుక్రవారం జానకంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివ ృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించి, ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై ఉన్న ప్రసిద్ధ అశోక్ సాగర్ చెరువును మరింత అందంగా తీర్చిదిద్దాలని పాలకవర్గం నిర?యించింది. ఇందులో భాగంగా చెరువు కట్టపై 'మినీ ట్యాంక్ బండ్' ఏర్పాటు చేయాలని తీర్మానించారు. దీనివల్ల పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా, గ్రామ ప్రతిష్ట పెరుగుతుందని సర్పంచ్ అభిప్రాయపడ్డారు. జానకంపేట్ గ్రామ పంచాయతీకి ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ, అత్యాధునిక వసతులతో కూడిన శాశ్వత భవనాన్ని నిర్మించాలని సమావేశంలో నిర?యించారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులు మెరుగుపరచడం, వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంపై వార్డు సభ్యులకు దిశానిర్దేశం చేశారు. అందరి సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలం క ృష?, కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వసతిగృహ బాలికలు

## - కలెక్టర్‌కు గ్రీటింగ్ కార్డుల అందజేత



**కామారెడ్డి, జనవరి 02(డిడి9 వార్త) :**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్ కులాల సమీక ృత బాలికల వసతిగ ృహానికి చెందిన విద్యార్థినులు జిల్లా కలెక్టర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సహచరులతో కలిసి స్వయంగా తయారు చేసిన అందమైన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ కి అందజేశారు. విద్యార్థినుల శుభాకాంక్షలను కలెక్టర్ ఆనందంగా స్వీకరించి, నూతన సంవత్సరంలో వారు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని హ ృదయపూర్వకంగా ఆకాంక్షించారు. విద్యార్థినుల ప్రతిభ, స ృజనాత్మకతపై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివ ృద్ధి శాఖ అధికారి పి. వెంకటేష్, వసతిగ ృహ అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి : మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి



**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
ధర్పల్లి మండలంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించి మండలంలో గులాబీ జెండాను ఎగురవేశారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ఓన్నజీపేట్, సీతయ్యపేట్, దుబ్బాక, ఇంద్రనగర్ తండా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నాయకుడు జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ విజేతలను అభినందిస్తూ.. పార్టీ నమ్మకాన్ని నిలబెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. "ప్రజలు మీపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలి" అని ఆయన అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజుపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అభ్యర్థుల గెలుపుతో మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నాయి.

## విద్యార్థులకు బడి నుంచే భద్రతపై అవగాహన : బోధన్ ఎంవీఐ శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం సాలూరలోని ప్రజ్ఞశ్రీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోధన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడటం అత్యంత ప్రమాదకరమని, అది మృత్యువుకు దారితీస్తుందని హెచ్చరించారు. 18 ఏళ్లలోపు వారు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని ఎంవీఐ స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ ఆత్మహత్య



**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
నిజామాబాద్ నగరంలోని ఖలీల్‌వాడీలో గల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో విషాదం చోటుచేసుకుంది. సాయి అశ్విని ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్‌కు చెందిన ఓంకార్ (24) గత కొంతకాలంగా ఖలీల్‌వాడీలోని సాయి అశ్విని ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, గురువారం రాత్రి విధుల్లో ఉన్న ఓంకార్ ఆస్పత్రిలోని బాత్రూంలోకి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో తోటి సిబ్బందికి అనుమానం వచ్చింది. తలుపులు పగులగొట్టి చూడగా ఓంకార్ లోపల ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. శుక్రవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి రావడంతో ఆస్పత్రి నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. ఓంకార్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఆస్పత్రి నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్మూర్ లో టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు



**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
ఆర్మూర్ పట్టణంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో టీఎన్జీవోస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన గ్రామ పరిపాలన అధికారులకు సంఘం సభ్యత్వాన్ని కల్పించినట్లు ఆయన వివరించారు. ప్రతి ఉద్యోగి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సెక్రటరీ విశాల్, సబ్ కలెక్టర్ కార్యాలయ డిఏవో విక్రం, కార్యవర్గ సభ్యులు వికాస్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూ పరీక్షా ఫీజు గడువు పొడిగింపు

**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని బీ.ఈడీ, బీ.పీఈడీ కోర్సుల విద్యార్థులకు వర్సిటీ అధికారులు ఊరటనిచ్చారు. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి సెమిస్టర్ రెగ్యులర్ మరియు బ్యాక్‌లాగ్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. నిజానికి ఈ గడువు గత ఏడాది డిసెంబర్ 29తో ముగిసింది. విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ గడువును జనవరి 16వ తేదీ వరకు పొడిగించినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ. సంపత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరు కావాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత కళాశాలల్లో లేదా వర్సిటీ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు.

## భీంగల్ మండల సర్పంచుల ఫోరం ఎన్నిక

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
భీంగల్ మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సర్పంచుల సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ ముగిసింది. ఫోరం మండల అధ్యక్షుడిగా పిప్రి సర్పంచ్ అరిగేల జనార్ధన్, ఉపాధ్యక్షుడిగా సికింద్రాపూర్ తండా సర్పంచ్ భూక్యా రమేష్, ప్రధాన కార్యదర్శిగా పల్లికొండ సర్పంచ్ పిండి అశోక్ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా చేంగల్ సర్పంచ్ దుమాల రాజు, కోశాధికారిగా బాబాపూర్ సర్పంచ్ సమీర్ బాధ్యతలు చేపట్టారు. గౌరవ అధ్యక్షులుగా బాబానగర్, పురానిపేట్ సర్పంచులు శ్రీరాం అరవింద్, బుర్ర దేవేందర్ గౌడ్లను కార్యవర్గం ఎన్నుకుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. సర్పంచుల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధిలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. సర్పంచుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పోరాడుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు వన్నెల జనార్ధన్,



చరణ్ గౌడ్, గడాల ప్రసాద్, కార్తీక్, రాజారెడ్డి పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో పేరుక పోయిన ముళ్ల పొదలు,పిచ్చి మొక్కల తొలగింపు.

**బజార్ హత్నూర్, జనవరి 2(డిడి9వార్త):-**
బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని స్మశాన వాటికలో ఎన్నో రోజుల నుంచి ముళ్ల చెట్లు పెరిగి పెద్దగా అయి పొదలుగా ఏర్పడ్డవి. వీటికి తోడుగా పిచ్చిమొక్కలు తోడు అయిన సందర్బంగా ఇటీవల కొత్తగా బజార్ హత్నూర్ సర్పంచ్గా ఎన్నిక అయిన పర్సకే సాయన్న,గ్రామస్తులు కల్సిశుక్రవారం రోజు స్మశానవాటికలో ఉన్న వ్యర్థ చెట్లను తొలగింప చేశారు.ఈ పవిత్ర కార్యంలో సర్పంచ్‌సాయన్నతో పాటుచట్లవినిల్,చట్లచిన్నయ్య, బొర్రరాజు,మైసమురళీ,కర్వలగంగయ్య,కొలహరి గ్రామాని కి చెందిన మరో యువకుడు, తదితరులు పాల్గొన్నారు





## గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పని చేద్దాం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
రెంజల్ మండలంలోని నీలా గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. శుక్రవారం సర్పంచ్ క్యాతం యోగేస్ అధ్యక్షతన పంచాయతీ తొలి సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులు, అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీలో ఉన్న బకాయిలు, అప్పుల వివరాలను కార్యదర్శి సాయిలు పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై సభ్యుల మధ్య చర్చ జరిగింది. అనంతరం సర్పంచ్ యోగేష్ మాట్లాడుతూ.. పాత అప్పులను పరిష్కరిస్తూనే, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని గ్రామాన్ని



ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. వార్డు సభ్యులందరూ సమన్వయంతో పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు సమావేశంలో పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, ఉపసర్పంచ్ సుభద్ర, వార్డు సభ్యులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హర్కాయి గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభమ్



**బజార్ హత్నూర్, జనవరి 2(డిడి9వార్త):-**
హర్కాయి గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ గ్రామ యువత,గ్రామ పెద్దలు శుక్రవారం రోజు మొదలు పెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెస్రం జంగు బాపు పాల్గొని ప్రారంభం చేశారు.ఈ మేరకు ఆయన ప్రసంగిస్తూ క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్నిస్తాయని, ఒక వ్యక్తిలో ఉన్న ప్రతిభ ను వెలికి తేవడం జరుగుతుందన్నారు. ఆదివాసి యువత క్రీడలతో పాటు విద్యకు



## నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి

**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ల జాబితాలో భారీగా బోగస్ ఓట్లు ఉన్నాయని, వాటి వల్ల ఎన్నికల ఫలితాలు తారుమారయ్యే ప్రమాదం ఉందని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రావణిని కలిసి రెండు పార్టీల నాయకులు విడివిడిగా వినతిపత్రాలు అందజేశారు. ఓటర్ల జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు వేర్వేరు వార్డుల్లో ఉండటం వల్ల గందరగోళం ఏర్పడుతుందని నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆధార్ కార్డులోని చిరునామా ఆధారంగా ఓటర్ల జాబితాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బోగస్ ఓట్లను వెంటనే తొలగించి, ఏ వార్డులో నివసించే కుటుంబాలకు ఆ వార్డులోనే ఓటు హక్కు కల్పించాలని, నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి కోరారు. సక్రమమైన ఓటర్ల జాబితా లేకపోతే ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుందని, అధికారులు తక్షణమే స్పందించి జాబితాను ప్రక్షాళన చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.



# ట్రాన్స్ జెండర్లకు ఉపాధి పథకం

**కామారెడ్డి జిల్లాకు రెండు యూనిట్లు మంజూరు**
**ప్రతి యూనిట్‌కు రూ.75 వేల పూర్తి సబ్సిడీ**

**కామారెడ్డి, జనవరి 02(డిడి9 వార్త):**
తెలంగాణ ప్రభుత్వం 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను ట్రాన్స్ జెండర్ల ఉపాధి, ఆర్థిక పునరావాసం కింద సబ్సిడీ మంజూరుకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ పథకం కింద కామారెడ్డి జిల్లాకు రూ.75,000 చొప్పున రెండు యూనిట్లు మంజూరు చేసినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు.ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ఆసక్తి కలిగిన ట్రాన్స్ జెండర్లు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. అర్హులైన వారు ట్రాన్స్ జెండర్ నేషనల్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకొని, ట్రాన్స్ జెండర్ ఐడీ కార్డు కలిగి ఉండాలని సూచించారు. అలాగే బీపీఎల్ పరిధిలో ఉండి, 18 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ట్రాన్స్ జెండర్లు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ నెల 10వ తేదీ లోపు నిరీ?త దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జతపరిచి సమర్పించాలని అధికారులు సూచించారు. వృత్తి విద్య శిక్షణ పొందిన ట్రాన్స్ జెండర్లకు ఈ పథకంలో ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు.ఇతర వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, కలెక్టరేట్ భవనంలోని రూం నెంబర్ 31లో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు శ్యాంసుందర్ అగర్వాల్ తెలిపారు. శుక్రవారం ఖిల్లా రోడ్‌లోని రోటరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బోధన్ బస్టాండ్ సమీపంలో గల రోటరీ కార్యాలయంలో ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఇందులో జనరల్ ఫిజీషియన్, ఎముకలు, కంటి, గైనకాలజీ, ఈఎన్‌టీ, పిల్లల వైద్య నిపుణులు సేవలందిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ విశాలాకుల, సతీష్ షాహ, గోవింద్ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు





**కామారెడ్డి, జనవరి 02(డిడి9 వార్త):**
నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు జిల్లా అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.కొత్త సంవత్సరంలో జిల్లాలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చందర్, %జూా% రఘునందన్, డీపీఆర్వో తిరుమల, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, డీఎం శ్రీకాంత్, హార్టికల్చర్ జ్యోతి, డీవైఎస్ఓ వెంకటేశ్వర గౌడ్, పీడీ మెప్మ శ్రీధర్ రెడ్డి, డీఈఓ రాజు, ఎస్సీ కార్పొరేషన్ వెంకటేశ్వర్లు, భూగర్భజల శాఖ సతీష్, పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఇండస్ట్రియల్ లాలూ, బీసీ కార్పొరేషన్ జయరాజ్, ఆడిట్ అధికారి రామకృష? తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్‌కు గురైతే 'షీ టీం'కు ఫిర్యాదు చేయండి

**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :**
మహిళలు, విద్యార్థినుల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని, వేధింపులకు గురైతే మౌనంగా భరించకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఆర్మూర్ ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ గర్ల్స్ ఉన్నత పాఠశాలలో సబ్ డివిజన్ షీ టీమ్ సభ్యులు విగ్నేష్, సుమతిలతో కలిసి విద్యార్థినులకు నేరాల నియంత్రణ, ఆత్మరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ మాట్లాడుతూ.. పాఠశాలలకు వెళ్లే విద్యార్థినులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగినులు ఈవ్ టీజింగ్‌కు గురైతే తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు, వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భయం వీడి ముందుకు వస్తేనే నేరస్తులకు అడ్డుకట్ట వేయగలమని పేర్కొన్నారు. పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. షీ టీం మొబైల్ నంబర్ 8712659795 కు, అత్యవసర సమయాల్లో 100కు కాల్ చేయాలని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా మహిళలు తమ ఫిర్యాదులను సులభంగా షీ టీమ్స్ కు పంపే విధానాన్ని విద్యార్థినులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు కాంచన, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాల సదనంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించుకునే అవకాశం

**కామారెడ్డి,జనవరి 02(డిడి9 వార్త):**
కామారెడ్డి జిల్లా ప్రజలకు కామారెడ్డి పట్టణ కేంద్రంలో గల హరిజనవాడ, ముదంగల్లీలోని ప్రభుత్వ బాల సదనం, కామారెడ్డి రక్షణ మరియు సంరక్షణ అవసరమున్న బాలికల కోసం లో, ప్రజలు తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, అలాగే ముఖ్యమైన పండుగలను చిన్నారులతో కలిసి ఆనందంగా జరుపుకునే సదావకాశం కలదు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, పిల్లల, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏ. ప్రమీల తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలికలకు మరింత ఆనందం కలుగుతుందని, సమాజంలో సేవాభావం పెంపొందుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ విషయమై పూర్తి వివరములకు సూపరింటెండెంట్, ప్రభుత్వ బాల సదనం, కామారెడ్డి కే. సంగామేశ్వరిని **99592 83797** నంబర్‌లో సంప్రదించగలరని ఆమె తెలియజేశారు.

# బాన్సువాడ ఎస్ఆర్ఎన్ కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 అవగాహన సదస్సు








**బాన్సువాడ, జనవరి 02(డిడి9 వార్త):**
జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణంలోని ఎస్ఆర్ఎన్ కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలు %--% 2026 సందర్భంగా అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ ఇండోర్ అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.సహాయక మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్లు కె. మధుకర్ మరియు ఉదయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతను విపులంగా వివరించారు.ఏఎంవీఐ కె. మధుకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ ఎంత కీలకమో వివరించారు. అలాగే ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఏఎంవీఐ ఉదయ్ కుమార్ విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ ఇండోర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని, తల్లిదండ్రులు కూడా హెల్మెట్ ధరించే అలవాటు పిల్లల్లో పెంపొందించేలా చేయడం విద్యార్థుల బాధ్యత అని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత :జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి, జనవరి 02(డిడి9 వార్త):**రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రోడ్డు భద్రతకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని సూచించారు.ప్రత్యేకంగా రవాణా శాఖ ద్వారా పాఠశాల విద్యార్థులకు రహదారి నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కలిగితే భవిష్యత్తులో ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే. నరసింహ రెడ్డి, జిల్లా రవాణా అధికారి జే. శ్రీనివాస్, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్స్ మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# రామారెడ్డి జెడ్పీహెచ్ఎస్ లో పోలీస్ కళాబృందం ద్వారా అవగాహనా కార్యక్రమం







**కామారెడ్డి, జనవరి 02(డిడి9 వార్త):**
రామారెడ్డి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమింగ్, మైనర్ డ్రైవింగ్, ప్రేమ పేరుతో మోసాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, రామారెడ్డి సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సైబర్ నేరాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు కాల్ చేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే సెల్‌ఫోన్ల వినియోగం, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వల్ల వచ్చే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళల అక్రమ రవాణా వంటి అంశాలపై పీసీ రాజేందర్ ప్రత్యేకంగా వివరించారు. షీ టీమ్ సేవల గురించి తెలియజేస్తూ, షీ టీమ్ సెల్ నెంబర్: 8712686094 ను విద్యార్థులకు అందించారు.పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీ సాయిలు మాటలు, పాటల ద్వారా సులభంగా అర్థమయ్యే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ జి. వేణు మాధవ్, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అంతిమంగా పోలీస్ శాఖకు మరియు కళాబృందానికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై డెమో

**- సర్పంచులకు ఘన సన్మానం**



**బాన్సువాడ, జనవరి 02(డిడి9 వార్త) :**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై కాంట్రాక్టర్ ద్వారా డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అనుసరించాల్సిన విధానాలు, నాణ్యత ప్రమాణాలు, పనుల అమలు తీరును కాంట్రాక్టర్ ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అలాగే పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడం లక్ష్యమని అధికారులు వివరించారు.అలాగే రాబోయే ఎన్నికలకు సంబంధించి వ్యయ నియమావళి (ఎక్సపెండేచర్) అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఖర్చులపై కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సర్పంచులను ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనిధి, ఎంఫీఓ మొహిబుబ్ , సూపరింటెండెంట్ భానుప్రకాష్, ఎంపీఓ అక్మల్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# గోవూర్ లో పాఠశాలలను సందర్శించిన సబ్ కలెక్టర్



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** చందూర్ మండల పరిధిలోని గోవూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను బోధన్ సబ్ కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను, పాఠశాల పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముందుగా జెడ్పీహెచ్ఎస్ సందర్శించిన ఆయన, ఇటీవల నిర్వహించిన మిడ్‌లైన్, బేస్‌లైన్ పరీక్ష పత్రాలను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థుల తరగతి గదికి వెళ్లి, వారితో ముచ్చటిస్తూ వారి ప్రతిభను అంచనా వేశారు. విద్యా ఫలితాల్లో మెరుగుదలతో పాటు, విద్యార్థుల సమగ్ర నైపుణ్యాభివృద్ధికి క ృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి, ఎఫ్ఎల్ఎన్ అమలు తీరును పర్యవేక్షించారు. 3వ, 4వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలను రివ్యూ చేశారు. చిన్నారుల భాషా సామర్థ్యం, గణిత పరిజ్ఞానంపై సంత ృప్తి వ్యక్తం చేస్తూ, విద్యా పునాది బలంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బ ృందం పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో జ్యువెలరీ షాపులో చోరీ యత్నం




**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దొంగలు వరుస దోపిడీలతో పోలీసులకు సవాల్ విసురుతున్నారు. గత వారం రెండు ఏటీఎంల దోపిడీ మరువక ముందే, గురువారం అర్ధరాత్రి రైతు బజార్ సమీపంలోని శ్రీగణేష్ జ్యువెలరీ షాపులో చోరీకి విఫలయత్నం చేశారు. ముగ్గురు దుండగులు ముసుగులు ధరించి ఇనుప రాడ్లతో షట్టర్ పగలగొడుతుండగా, గస్తీ పోలీసులు రావడంతో వారు తప్పించుకున్నారు. ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రాజ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యజమాని వెంకటేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వారం రోజుల్లోనే వరుస ఘటనలు జరగడంతో నగరవాసులు భయాందోళనకు గురవుతున్నారు.

# బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శుక్రవారం జలాల్‌పూర్ గ్రామంలో పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గుండేటి లక్ష్మీబాయికి మంజూరైన రూ. 25 వేలు విలువ గల చెక్కును పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న పేదలకు ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూర్చడంలో సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక క ృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ మూగ భోజన్న, వార్డు సభ్యులు మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# బస్సాపూర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** బాల్కొండ మండల పరిధిలోని బస్సాపూర్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని గ్రంథాలయం, వంట గది, బడి తోటను ఆయన క్షుణ?ంగా పరిశీలించారు. బడి తోటలో పండిన తాజా కూరగాయలను విద్యార్థుల మధ్యాహ్న భోజనంలో ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోయడ నర్సయ్య, ఉపాధ్యాయ బ ృందం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్









**కామారెడ్డి,జనవరి 02(డిడి9 వార్త):** శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటి పనులను పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని గమనించిన కలెక్టర్, లబ్ధిదారుడితో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి, గతంలో నివసించిన ప్రాంతం, ప్రస్తుతం చేస్తున్న జీవనోపాధి తదితర అంశాలపై లబ్ధిదారుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం గిద్ద గ్రామంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు చేపడుతున్న చర్యలను గమనించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తిగా తొలగించాలని, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతర శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కల తొలగింపుతో పాటు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ పర్యటనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్‌డీఓ వీణ, తహసిల్దార్ ఉమలత, డీపీవో, డీఎం - అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా సామర్థ్యాల పరిశీలన

## నోట్‌బుక్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







**కామారెడ్డి,జనవరి 02(డిడి9 వార్త):** రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయిని స్వయంగా పరిశీలిస్తూ, వారికి నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.తరగతి గదుల్లో విద్యార్థులను బోర్డుపై గణితశాస్త్ర లెక్కలు వ్రాయించి, ప్రశ్నలకు సమాధానాలు చెప్పిస్తూ వారి అవగాహన స్థాయిని కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసిస్తూ, మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు.విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించాలని కలెక్టర్ సూచించారు. తరగతుల్లో విద్యార్థులతో పరస్పర చర్చ జరిపి బోధనా ప్రక్రియను గమనిస్తూ, ప్రాథమిక నైపుణ్యాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర?తే లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థుల లోపాలను గుర్తించి తగిన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిభ వెలుగులోకి వచ్చేలా బోధన కొనసాగించాలని పేర్కొన్నారు.అలాగే పాఠశాల ఆవరణను పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డివో వీణ, డిఈవో రాజు, తహసిల్దార్ ఉమలత, ఎమ్ఈవో తదితర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు

## చిన్నారులతో కలసి కేక్ కట్ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి,జనవరి 02(డిడి9 వార్త):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులతో మమేకమై వారి ఆనందోత్సాహాలను పంచుకున్నారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లు, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కామారెడ్డి, జనవరి 02(డిడి9 వార్త) :** కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. హనుమంతరావు శుక్రవారం సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ. సలీం, రాష్ట్ర అధ్యక్షులు ఎం. రాజన్న ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. హనుమంతరావు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని అన్ని ఎక్సైజ్ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం%--%2005 బోర్డులు ఏర్పాటు చేసి ఉన్నాయని, ప్రజలు తమకు కావలసిన సమాచారాన్ని సంబంధిత కార్యాలయంలో నేరుగా దరఖాస్తు సమర్పించి 30 రోజుల లోపు పొందవచ్చని తెలిపారు.సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వంపై పూర్తి అవగాహన కలిగించేందుకు ఎంతో ఉపయోగకరమైనదని






ఆయన అన్నారు.అనంతరం సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, డైరెక్టర్ మరియు జిల్లా ప్రతినిధులను ఎక్సైజ్ సూపరింటెండెంట్ అభినందించారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎన్. లతా రెడ్డి,జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్,జిల్లా అధ్యక్షులు శివ పూజ లింబయ్య,జిల్లా సలహాదారులు బి. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# చలి తగ్గుముఖం తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్, జనవరి 2(డిడి9వార్త):-** బంగాళాఖాతం నుండి వీస్తున్న తేమతో కూడిన తూర్పు గాలుల వల్ల ఏపీలో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది.అయితే, దక్షిణ కోస్తాలో నెలకొన్న తేమ పరిస్థితుల కారణంగా తిరుపతి, నెల్లూరు, చిత్తూరు అన్నమయ్య జిల్లాల్లో నేడు, రేపు సాయంత్రం వేళల్లో ఉరుములతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉక్కపోత కొనసాగినా, రాత్రి వేళల్లో ఆకాశం మేఘావృతమై ఉండటం వల్ల చలి తీవ్రత అంతగా ఉండదు.తెలంగాణలో కమ్మేస్తున్న పొగమంచు తెలంగాణలో రాబోయే మరో మూడు రోజుల పాటు వాతావరణం పొడిగా ఉంటుంది. పశ్చిమ విక్షోభం ప్రభావం ఉత్తర భారతదేశంపై ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇక్కడ ఉషో?గ్రతలు స్థిరంగా ఉండవచ్చు. హైదరాబాద్, పరిసర జిల్లాల్లో పగటిపూట గరిష్ట ఉషో?గ్రతలు 29ీ నుండి 30 వరకు, రాత్రివేళ కనిష్ట ఉష్ణోగ్రతలు 17 ఆవరణలో నమోదవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన చలి గాలులు తగ్గుముఖం పట్టినప్పటికీ, తెల్లవారుజామున పొగమంచు మాత్రం 10 అయిన రోడ్లు కనిపించడం లేదు.. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

విశాఖపట్నం: పగలు వేడి.. రాత్రి ఆహ్లాదం

వైజాగ్ నగరంలో రాబోయే మూడు రోజులు మిశ్రమ



వాతావరణం కనిపిస్తుంది. పగటిపూట సముద్రపు తేమ కారణంగా వేడి, ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. గరిష్ట ఉషో?గ్రతలు 27 నుండి 28ీ%జ% మధ్య ఉండవచ్చు. అయితే, సాయంత్రం తర్వాత పరిస్థితి మారుతుంది. రాత్రి సమయంలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై, చల్లని గాలులతో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా మారుతుంది. పర్యాటకులు బీచ్‌లలో గడపడానికి రాత్రి సమయం అనువుగా ఉంటుంది.మన్యంలో చలి పంజాపర్యాటక ప్రాంతాలైన అరకు లోయ, వంజంగి, చింతపల్లి, లంబసింగిలో చలి తీవ్రత గరిష్ఠంగా ఉంటుంది. ఈ వారాంతంలో కనిష్ఠ ఉషో?గ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పడిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కమ్ముకో వడం వల్ల 'జీరో విజిబిలిటీ' (దృష్టి లోపం) ఏర్పడవచ్చు. ప్రకృతి ప్రేమికులకు, మంచు అందాలను ఆస్వాదించే పర్యాటకులకు ఇది సరైన సమయం అయినప్పటికీ, వాహనదారులు పొగమంచు విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.అలాగే రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్త వహించి కోతకు వచ్చిన పంటలను భద్రపరుచుకోవాలి. ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లే పర్యాటకులు భారీ చలిని తట్టుకోవడానికి అవసరమైన ఉన్ని వస్త్రాలను వెంట తీసుకెళ్లడం మంచిది. అలాగే వెళ్లిన తర్వాత వేడి వేడి పానీయాలు, వేడి ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా విశాఖ, తిరుపతి పరిసరాల్లో ప్రయాణించే వారు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలి.

# హలో జర్నలిస్ట్ చలో హైదరాబాద్ రండి కదలి రండి

**సిరా చుక్క లక్ష మెదలను కదిలించే ఆయుధమండి..!**
**హక్కుల కోసం కలం కదిలితే ఉద్యమమే.**
**జర్నలిస్టుల భద్రత కోసం జనవరి 5న చలో హైదరాబాద్**
**మీ హక్కుల కోసం కదిలిరండి జర్నలిస్టుల భద్రతే మా లక్ష్యం.**

**హైదరాబాద్..ఉప్పల్ ఏ-** జనవరి 5 నాడుసమాజానికి కంటిపాపలుగా నిలిచే జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, రక్షణను ప్రధాన అజెండాగా తీసుకుని పనిచేస్తున్న ఆల్ ఇండియా జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నికలు జనవరి 5న హైదరాబాద్ ఉప్పల్ వేదికగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర కన్వీనర్లు పర్కాల సమ్మయ్య గౌడ్, బజ్జుర్ల శ్రీనివాస్ ఒక సంయుక్త ప్రకటనలోతెలిపారు. ఈ ఎన్నికల సందరరేగా రాష్ట్ర స్థాయి కీలక సమావేశం కూడా నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. సమావేశ వివరాలు:తేదీ: జనవరి 5వేదిక: ఉప్పల్, హైదరాబాద్ సందరరే తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నికలుఆహ్వానం: తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల జర్నలిస్టులందరికీఎందుకు ఈ సమావేశం అత్యంత కీలకం?ఈ సమావేశం కేవలం ఎన్నికల ప్రక్రియకే పరిమితం కాదని,జర్నలిస్టులపై రోజురోజుకు పెరుగుతున్న దాడులు,వృత్తి నిర్వహణలో ఎదురవుతున్న భద్రతా లోపాలు, జర్నలిస్టుల రక్షణకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు,అమలుకు నోచుకోని సంక్షేమ పథకాలు,దాడులు,




తప్పుడు కేసులు నమోదైనప్పుడు సంస్థగా వెంటనే స్పందించే వ్యూహంవంటి అంశాలపై విస్తృతమైన, కులంకషమైన చర్చ జరగనుందని రాష్ట్ర కన్వీనర్లు స్పష్టం చేశారు.సత్యాన్ని రాసినందుకు కేసులు, ప్రశ్నించినందుకు బెదిరింపులు, నిజాన్ని చూపినందుకు దాడులు పెరుగుతున్న ఈ కాలంలో బలమైన, పోరాటపటిమ గల రాష్ట్ర కమిటీ నిర్మాణం అనివార్యం అని వారు అభిప్రాయపడ్డారు.జర్నలిస్టుల భద్రతే ప్రధాన అజెండాజర్నలిస్టులపై జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడంలో,భద్రతకు కండగా నిలబడడంలో,హక్కుల సాధన కోసం పోరాట పథంలో ముందుండడంలోఆల్ ఇండియా జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ ఎప్పుడూ ముందుంటుందని, లక్ష్య సాధనకు ప్రతి జర్నలిస్టు భాగస్వామ్యం అత్యంత అవసరమని రాష్ట్ర కన్వీనర్లు పిలుపునిచ్చారు.మహాకవి శ్రీశ్రీ మాటల్లోనేఉద్యమసూార్తి.' 'పోరాడితేపోయేదేమీలేదు,పోరాడకపోతే లక్ష్యాన్ని చేరలేవు."

ఈ మాటలను సూార్తిగా తీసుకుని,జర్నలిస్టులహక్కులు %--%భద్రత రక్షణ కోసంఅందరూ కదంతోకి కదిలి రావాలని

కలం పట్టిన ప్రతి జర్నలిస్టు తన స్వరం, తన అభిప్రాయం, తన సూచన ఈ సమావేశంలో వినిపించాలని వారు కోరారు.

సమాజానికి పిలుపుయుతజర్నలిజంబతకాలంటే, ప్రజాస్వామ్యంనిలబడాలంటే,నిజం చెప్పే గొంతులు భద్రంగా ఉండాలంటేజర్నలిస్టుల పోరాటానికిమేధావులు,విద్యార్థులు, ప్రజా సంఘాలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందరరేగా కన్వీనర్లు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర కన్వీనర్లు %--% సంప్రదింపు వివరాలు:పర్కాల సమ్మయ్య గౌడ్

చరవాణి 83320 22212,చరవాణి 99487 01110,బజ్జుర్ల శ్రీనివాస్చరవాణి 97058 52875ఉద్యమ పిలుపు: మీ భద్రత మీ బాధ్యత. మీ హక్కుల కోసం మీ హాజరు అవసరం.అని జనవరి 5 ఉప్పల్, హైదరాబాద్‌లో కలుద్దామని తెలిపారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలను అడ్డుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ, 2005లో గ్రామీణ పేదల బతుకుదెరువు కోసం చట్టబద్ధం చేయబడిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. పథకం పేరు మార్చడంతో పాటు, నిధుల కేటాయింపులో కేంద్రం తన వాటాను తగ్గించి రాష్ట్రాలపై భారం వేయడం దుర్మార్గమన్నారు. గతంలో ఉన్నట్లుగా కేంద్రం 90 శాతం నిధులు భరించాలి. రాష్ట్ర ప్రభుత్వంపై 40 శాతం భారం వేయడం వల్ల పథకం అమలవ్వక పేదలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. బోధన్ వంటి మున్సిపాలిటీల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవించే పేదలు ఎందరో ఉన్నారని, వారికి కూడా ఈ పథకాన్ని వెంటనే వర్తింపజేయాలని, పెరుగుతున్న నిత్యావసర ధరల దృష్ట్యా రోజువారీ కూలీని రూ. 600లకు తగ్గకుండా కేంద్రం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ నాయకులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, కాశ రవి, శ్రీపతి మల్లేష్, భూపాల్, గోపాల్, కొంద్ర హనుమంతు, కె. సుదర్శన్, హెచ్. నగేష్ పాల్గొన్నారు.





# రోడ్డు భద్రత నియమాలు తప్ప కుండా పాటించాలి ఆర్ టీ ఓ

## - అధికారుల అవగాహన.







**బజార్హత్నూర్, జనవరి 2(డిడి9న్యూస్):-** బజార్ హత్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజురోడ్డుభద్రతమాసోత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ ఆర్ టీ ఓ అధికారులు ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అల్లే శ్రీనివాస్, బజార్ హత్నూర్ సబ్ ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్లు మాట్లాడారు. వాహనాలు నడిపేటప్పుడు తప్ప కుండా రోడ్డు భద్రతనియమాలుపాటించాలని,మత్తుపానీ యాలు సేవించరాదని, తలపై శిరస్త్రాణం ధరించాలన్నారు. రద్దీ సమయంలోనిబంధనలను పాటించాలి.సీటు బెల్టును ధరించి,ప్రాణాలకు రక్షణ కల్పించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ జి ప్రదీప్ కుమార్,బజార్ హత్నూర్ ఎంఈఓ రాంకిషన్ , వైద్య విస్తరణ అధికారి సూర్యప్రకాశ్, బజార్హత్నూర్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు జె.భూమన్న,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు,పాల్గొన్నారు.

# అన్వేష్ ఐడీ వివరాలు కోరుతూ ఇన్స్టాకు పోలీసుల లేఖ



**పంజాగుట్ట, జనవరి 2(డిడి9వార్త):-** యూట్యూబర్ అన్వేష్కు హైదరాబాద్ పోలీసులు షాక్ ఇచ్చారు. విదేశాల్లోని అతడి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. అన్వేష్ యూజర్ ఐడీ వివరాలు కావాలని పంజాగుట్ట పోలీసులు ఇన్స్టాగ్రామ్కు లెటర్ రాశారు. అన్వేష్కు నోటీసులు ఇచ్చే అవకాశం కూడా ఉంది. కాగా హిందూ దేవతలను కించపరిచారని బీజేపీ నేత కరాటే కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైన విషయం తెలిసిందే. అతడిపై హిందూసంఘాలు మండిపడుతున్నాయి.

# మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం : పిప్రి సర్పంచ్



**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** గ్రామంలో మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని పిప్రి నూతన సర్పంచ్ అరిగేల జనార్దన్, ఉపసర్పంచ్ పతాని జేమ్స్ అన్నారు. భీంగల్ మండలంలోని పిప్రి గ్రామంలో మహిళా సమాఖ్య గ్రామ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సంఘం అధ్యక్షురాళ్లు దుర్గి లక్ష్మి, లక్ష్మి నేతృత్వంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమను సన్మానించిన మహిళా సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ గడాల రఘుపతి, పంచాయతీ కార్యదర్శి శేఖర్, మహిళా సంఘం ప్రతినిధులు సువర?, లక్ష్మి, రాజలక్ష్మి, వీణరాణి, సీఏలు రౌతు నిరోషా, విశాల తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో పోషకాహార లోపం నివారించాలి : సాలూర వైద్యాధికారి రాజ్‌కుమార్



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా చూడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సాలూర పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్‌కుమార్ పిలుపుని చ్చారు. శుక్రవారం ఆయన హున్స గ్రామ అంగన్‌వాడీ కేంద్రంతో పాటు సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందరరేగా కేంద్రంలోని చిన్నారుల ఎత్తు, బరువులను స్వయంగా పరిశీలించారు. అనంతరం తల్లులకు పలు ఆరోగ్య సూచనలు చేస్తూ.. పిల్లల పెరుగుదలపై నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులకు సక్రమంగా అందించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం వహించరాదని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. రక్తహీనత వంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తల్లులు ఉన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి : నిజామాబాద్ సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్ జిల్లా జనవరి 02(డీడీ9 వార్త) :** జిల్లా ప్రజల సౌకర్యం, భద్రత దృష్ట్యా కమిషనరేట్ పరిధిలో పక్షం రోజుల పాటు ప్రత్యేక ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1 నుండి 15 వరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. మహిళలు, పిల్లల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం విధించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, శబ్ద కాలుష్యం వల్ల వృద్ధులు, రోగులు ఇబ్బంది పడకుండా రాత్రి 10 నుండి ఉదయం 6 వరకు డి.జేలను పూర్తిగా నిషేధం ఉందన్నారు. విగ్రహాల ప్రతిష్టాపనకు కలెక్టర్ కమిటీ అనుమతి, సభలు-సమావేశాలకు పోలీసుల అనుమతి తప్పనిసరని, 500 మందికి మించి హాజరయ్యే కార్యక్రమాలకు 72 గంటల ముందే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. గల్ఫ్ వెళ్లే నిరుద్యోగులు నకిలీ ఏజెంట్ల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా ముందస్తు అనుమతి లేకుండా డ్రోన్ల వినియోగంపై ఆంక్షలు విధించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌ఓలకు సీపీ ఆదేశాలు జారీ చేశారు.